## 3 గంటల కరెంట్‌తో పంట పండదు..



గోవిందరావుపేట, నవంబర్ 28 : 3 గంటల కరెంట్‌తో ఎకరం కూడా తడువదు. పంట పండించడం సాధ్యం కాదు. కాంగ్రెస్ నాయకుల మాటలు మళ్లా కరెంట్ కష్టాలు తెచ్చిపెడుతయి. రాత్రి పూట కరెంట్ పెట్టడానికి పోయి పాములు, తేళ్లు కుట్టి ఎంతో మంది రైతులు చనిపోయిండ్రు. కాంగ్రెస్ వాళ్ల పాలనలో రైతులు అరిగోస పడ్డరు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంట్‌తోటి రైతులు సంతోషంగ ఉన్నరు. పగటి పూటనే పొలాలకు నీరు పెట్టుకుంటు రెండు పంటలు పండిస్తున్నరు. ఇప్పుడిప్పుడే పైసలు ఎనుకేసుకుంటున్నరు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తేనే రైతులకు మేలు జరుగుతది.

**- దుర్గం సత్యం, రైతు, లక్ష్మీపురం, గోవిందరావుపేట.**

## భూముల చిక్కులు లేకుండ ఉన్నం..



మహాముత్తారం, నవంబర్ 28 : ధరణి వచ్చిన తరువాత మా భూముల సమస్యలన్ని తీరినయి. గతంలో వీని భూములు వానికి, వాని భూములు వీనికి రాసి ఇబ్బందులకు గురి చేసిండ్రు. వీఆర్వో, ఆర్ఐలదే రాజ్యం. పహాణి, మ్యుటేషన్ కావాలంటె చెప్పులరిగేలా తిప్పించుకొని ఏండ్లు గడిపెటోళ్లు. అంతలోనే మా భూమి వేరే వాని పేరు మీద ఎక్కుతుండె. ఇలాంటి కష్టాలు ఎన్నో పడ్డం. కాని కేసీఆర్ సార్ వచ్చి ధరణి తెచ్చిన తర్వాత సమస్యలు అన్ని పోయినయ్. ఇయ్యాల భూముల మ్యూటేషన్, రిజిస్ట్రేషన్ ఒక్క రోజే అయితాంది. అందుకే ధరణి సేవలు కొనసాగించాలి. రైతుల కోసం ఆలోచించే కేసీఆర్ సారును మళ్లీ సీఎం చేసుకోవాలె.

**- కంపె రాజయ్య, రైతు, ములుగుపల్లి, మహాముత్తారం.**



# కారు గుర్తుకు ఓటేయాలి

- భారీ మెజార్టీతో గెలిపించాలి
- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి
- ములుగు, గోవిందరావుపేటలో ప్రచారం



ములుగు రూరల్ : ఓటు అభ్యర్థిస్తున్న బడే నాగజ్యోతి

ములుగు రూరల్, నవంబర్ 28 : నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపిస్తే ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన మంగళవారం జిల్లా కేంద్రంలో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంతో 3వ నంబర్ కారు గుర్తుపై ఓటు వేయాలని అవగాహన కల్పిస్తూ ఓట్లను అభ్యర్థించారు. రెండు నెలలుగా విరామం లేకుండా ప్రచారం నిర్వహించిన క్రమంలో పార్టీ నాయకులతో పాటు ప్రజలు ఎంతో ఆదరించారని అన్నారు. గ్రామపంచాయతీగా ఉన్న ములుగును మున్సిపాలిటీగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దని, ఆయన ఆశీర్వదించి బరిలో దింపిన తనకు ఓటు వేసి భారీ మెజార్టీని అందించాలని నాగజ్యోతి కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, నాయకులు కాకి పురుషోత్తం, కోగిల మహేశ్, బల్గూరి నవీన్, పాషా, శరత్, మేర్గు నగేశ్, వీర్ల వెంకన్న, గజ్జి నగేశ్, పారునందుల శ్రీను, చింత రాజు తదితరులు పాల్గొన్నారు.

**మీ బిడ్డగా ఆశీర్వదించండి..**

గోవిందరావుపేట : మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎన్‌టీఆర్ కాలనీలో ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ రూ. కోట్లు వెచ్చించి జిల్లాను అభివృద్ధి చేశారని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపిస్తానన్నారు. సమ్మారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారం సందర్భంగా నాగజ్యోతిని ప్రజలు ఆదరించారన్నారు. ఈ సందర్భంగా మచ్చాపూర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి నాగజ్యోతి, సమ్మారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ హరిబాబు, మండల అధ్యక్షుడు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి నర్సింహనాయక్‌తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న లక్ష్మీనర్సింహారావు

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

ఏటూరునాగారం, నవంబర్ 28 : మండలంలోని రామన్నగూడెం, రాంనగర్, లంబాడితండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 50 మంది మంగళవారం జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మూడు గ్రామాల్లో మంగళవారం ప్రచారం చేపట్టగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాంనగర్, లంబాడీ తండాల్లో గ్రామస్తులు, కార్యకర్తలతో లక్ష్మీ నర్సింహారావు మాట్లాడారు. సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, రాంనగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గద్దె జయకృష్ణ, నాయకులు అల్లి శ్రీనివాస్, గారె ఆనంద్, గారె నగేశ్, గారె బాబురావు, బోదె వెంకటేశ్, రంగయ్య, బొల్లె మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కందుకూరి మనోజ్, బొల్లె రాజేందర్, ఉప్పల బాలకృష్ణ, రవి కుమార్, సంతోశ్, అల్లి సాయి కుమార్, దారపు సమ్మయ్య, గారపు శ్రీకాంత్, గార నవీన్, బాషిక మనోజ్, బొల్లె చంద్రశేఖర్, గారె నరేందర్, బద్ది బుచ్చిబాబు, గడబోయిన రాజేశ్ తదితరులున్నారు.



మద్దతు ప్రకటిస్తున్న ఎలక్ట్రానిక్స్ దుకాణాల యూనియన్ సభ్యులు

## బీఆర్ఎస్‌కు ఎలక్ట్రానిక్స్ యూనియన్ మద్దతు

ఏటూరునాగారం, నవంబర్ 28 : మండలంలోని ఎలక్ట్రానిక్స్ షాపుల యాజమానులు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి తమ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు యూనియన్ నాయకులు, సభ్యులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావును మంగళవారం కలిసి మద్దతు ప్రకటించడంతో పాటు నాగజ్యోతిని గెలిపించుకుటామన్నారు. ఈ సందర్భంగా కాకులమర్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతిని గెలిపించడానికి అన్ని వర్గాలు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రానిక్స్ దుకాణాల యాజమానులు స్వచ్ఛందంగా ముందుకు రావడాన్ని అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు నూతి రమేశ్, ఉపాధ్యక్షుడు బాబు, సభ్యులు మనోజ్, సర్వేశ్వర్‌రావు, రాజు, శ్రీను, లోకేష్, కిషోర్, శ్రీధర్, ప్రకాశ్, బాలాజీ, నాయకులు కాకులమర్రి చిట్టిబాబు, కూనూరు మహేశ్ పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌తోనే పేదల సంక్షేమం

- నాగజ్యోతిని గెలిపించాలి
- మాజీ ఎంపీ సీతారాంనాయక్

గోవిందరావుపేట, నవంబర్ 28 : పేదల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మాజీ పార్లమెంట్ సభ్యుడు అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్ల పుట్టక ముందే కుల్ల కుట్టించినట్లుగా రేవంత్‌రెడ్డి గెలువక ముందే డిసెంబర్ 9న సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని అనడం హాస్యాస్పందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గోవింద్‌నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యేతో నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి చెందలేదని, అధికార పార్టీ ఎమ్మెల్యే లేకున్నా సీఎం కేసీఆర్ జిల్లాను ప్రగతిపథంలో నడిపించారని అన్నారు. సమావేశంలో భూక్యా దేవానాయక్, తలసిల ప్రసాద్, నర్సింహనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

- నాగజ్యోతిని గెలిపించాలని శ్రేణుల వినతి




మంగపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగపేట, నవంబర్ 28 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించాయి. క్లస్టర్ల ఇన్‌చార్జిలు వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్లి పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంగపేట, గంపోనిగూడెం, పొదుమూరు, ముస్లింవాడ, కమలాపురం, బోరునర్సాపురం, చెరుపల్లి, తిమ్మంపేట, అకినేపల్లిమల్లారం, రాజుపేట, మల్లూరు, నర్సింహసాగర్, వాడగూడెం, పాలాయిగూడెం, చుంచుపల్లి, వాగొడ్డుగూడెం, లక్ష్మీనర్సాపురం, పూరేడుపల్లి, శనగకుంట, కోమటిపల్లి కొత్తూరు మొట్లగూడెం, అబ్బాయిగూడెం, జబ్బోనిగూడెం, నర్సాయిగూడెం తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, తోట రమేశ్, శ్రీధరవర్మ, తాటి కృష్ణ, వైకుంఠం, శేషగిరిరావు, రాజుయాదవ్, నర్రా శ్రీధర్, లక్ష్మణ్‌రావు, ఇంతియాజ్ భుట్టో, సింగరబోయిన నర్సయ్య, నూనె లింగయ్య, యూనుస్, నాగుల్‌మీరా, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్‌లో జడ్పీటీసీ గై రుద్రమదేవీఅశోక్, లక్ష్మీదేవిపేటలో సీనియర్ నాయకుడు సూర్యనేని మురళీధర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ గోపాల్‌రావు, సర్పంచ్ గట్టు కుమారస్వామి, పాలంపేటలో జిల్లా సీనియర్ నాయకుడు మల్క రమేశ్, సర్పంచ్ డోలి రజితాశ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, గుర్రంపేటలో భూపాలపల్లి జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి, సర్పంచ్ శ్వేతారవీందర్, నల్లగుంటలో సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్‌రెడ్డి, పోరిక హర్జీనాయక్, మాడుగుల రమేశ్, సాదా యాదగిరి, వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, కూరెళ్ల రామాచారి, రామంజాపూర్‌లో ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్మోహన్‌రావు ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో దావు బాబు, మూల రత్నాకర్, వకుళాభరణం శ్రీనివాస్, కారుపోతుల సత్యం, అంతటి రాము, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ : ప్రచారంలో పాల్గొన్న శ్రేణులు



పంపిణీ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్వో

## ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి

- 12 రకాల ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డులతో ఓటు వేయొచ్చు
- ములుగు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంకిత్

ములుగు రూరల్, నవంబర్ 28 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ములుగు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) అంకిత్ అన్నారు. మంగళవారం ఆర్వో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు గుర్తింపు కార్డు లేని ఓటర్లు ఆధార్ కార్డు, ఈజీఎస్ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్టు ఆఫీస్ పాస్‌బుక్, ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్ పోర్టు, ఫించన్ డాక్యుమెంట్ తదితర 12 రకాల ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు వేయొచ్చన్నారు.

**పంపిణీ కేంద్రం పరిశీలన**

నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆర్వో అంకిత్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రిని బూత్‌ల వారీగా పంపిణీ చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఏఆర్వో విజయ్‌భాస్కర్, ఇతర అధికారులున్నారు.